

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

ఆదివారం | 19 | ఏప్రిల్ | 2026 • పేజీలు : 11


## హేమాచలుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి



**మంగపేట ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి:** మండలంలో రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎన్.హరినాద్ కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా ఆలయానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి ఎన్.హరినాద్ కు కార్యనిర్వహణాధికారి, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవస్థానం నుండి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ స్థల పురాణాన్ని వివరించి ఆలయ చరిత్రను తెలియజేశారు. ఆలయ మండపంలో స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానం జరిపి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జడ్జిలు, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఏటూరునాగారం సి.ఐ, మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి, పోలిస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,:ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి):** పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాదియని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానికంగా లభించే వనరులతో తయారు చేసే పోషకాహార పదార్థాల స్టాల్స్, చిరుధాన్యాలతో కూడిన ఆహార ప్రదర్శనలను కలెక్టర్ సందర్శించారు. పలు అంగన్వాడి కేంద్రాలకు చెందిన చిన్నారులకు కలెక్టర్ సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా చేపట్టారు.పూర్వ ప్రాథమిక

మిగతా 2 లో...



## జనాభా లెక్కలు – 2027 స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వం ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జాతీయ జనగణన కార్యక్రమం (సెన్సస్ 2027) ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ప్రజలు ఈసారి అందుబాటులోకి వచ్చిన ఆన్లైన్ లో స్వయంగా నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ఈ సౌకర్యం ద్వారా, ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం వంటి అంశాలను ఆన్ లైన్ లోనే సులభంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ https://se.census.gov.in/ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ మేరకు స్వయంగా నమోదు చేసుకునే

మిగతా 2 లో...

## భూసేకరణ ప్రక్రియ వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** జిల్లాలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల పరిష్కారం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ ఎన్. రవితో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మరియు ఇతర ప్రాజెక్టుల భూసేకరణ స్థితిగతులు, పురోగతిపై వివరాలు సమర్పించారు. కలెక్టర్ వాటిని సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వోబీలకు సంబంధించిన

మిగతా 2 లో...

## రైతుల ఆర్థిక అభివృద్ధి సాధించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- దళారులను నమ్మి మోస పోవద్దు
- శుభ్రం చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని మద్దతు ధర పొందాలి
- హార్వెస్టర్ల ఆర్పిఎంను 18 నుండి 20 లోపు ఉండేటట్లు చూసుకుని నాణ్యమైన దహన్యాన్ని విక్రయించుకోవాలి
- రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు



- అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి

రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి:వరంగల్ రాయపర్తి మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మిగతా 2 లో...

## రైతుల ఆర్థిక అభివృద్ధి సాధించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

తిరుమలాయపల్లి, కొండూరు, బురహాన్ పల్లి, కాట్రపల్లి, బాలు నాయక్ తండా, మైలారము రాయపర్తి, జేతురం తండా గ్రామాలలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మరియు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కాకుండా 35 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని,ప్రభుత్వం గిట్టుబాటు ధర సన్న రకం ధాన్యానికి క్వింటాకు 2389 రూ,,మరియు సాదరణ రకానికి క్వింటాకు 2369 రూపాయలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ, డి ఆర్ డి ఓ పి డి,తాసిల్దార్ ఎం శ్రీనివాస్ ,ఎంపీడీవో కిషన్ నాయక్ ,ఏవో వీరభద్రం,మరియు సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,స్థానిక రైతులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలు – 2027 స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రక్రియలో ప్రజలు ముందుగా పోర్టల్ లోకి వెళ్లి, తమకు నచ్చిన భాషను ఎంచుకొని, మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీ సహాయంతో లాగిన్ అవ్వాలన్నారు. అనంతరం జిల్లా, పిన్ కోడ్, గ్రామం వంటి వివరాలను ఎంపిక చేసి, మ్యాప్ లో తమ నివాసాన్ని గుర్తించాలని, తదుపరి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి, వివరాలను సమర్పించాలన్నారు. చివరగా మొబైల్ కు వచ్చే సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి ని భద్రపరచుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనగణనలో భాగంగా ఇంటి నిర్మాణం, వసతి సౌకర్యాలు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్యుత్, నీటి వనరులు, మరుగుదొడ్డి సదుపాయం, వంట ఇంధనం, ఇంటర్నెట్ వినియోగం, వాహనాల వివరాలు వంటి ముఖ్యమైన సమాచారం నమోదు చేయవలసి ఉంటుందని చెప్పారు. అయితే, ప్రజలు ఆన్ లైన్ లో నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వం నియమించిన ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి, నమోదు చేసిన వివరాలను ధృవీకరిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో ప్రజలు తమ ఎస్ఈ ఐడీని చూపించి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ ప్రక్రియలో పాల్గొని, సరైన వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## భూసేకరణ ప్రక్రియ వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

భూసేకరణలో పెండింగ్ లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పెగ్ మార్కింగ్ వంటి కీలక పనుల్లో క్షేత్రస్థాయిలో పురోగతి ఉండాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెగ్ మార్కింగ్, పనుల పురోగతిపై వారానికోసారి సమీక్షలు నిర్వహిస్తున్నందున, ప్రతి శాఖ నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. వచ్చే శనివారం నాటికి పురోగతి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.అదనంగా, భూభారతి దరఖాస్తులు మరియు మీసేవ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, దేవాదుల ఈఈ మంగీలాల్, గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది

(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు కరెక్యులంలో భాగంగా కనీసం 15 నిమిషాల పాటు యోగా చేయించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహా



రాన్ని వినియోగించడంతో పాటు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.

మహిళలు రక్తహీనత సమస్యకు గురి కాకుండా ఉండేందుకు ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టిసారించి, స్థానికులు ఈ సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు సృజన, రజిత, కవిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకున్న కాంగ్రెస్‌పై నిరసనగా తరిగొప్పులలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**తరిగొప్పుల ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి :** మహిళల అభ్యున్నతి, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి నేతలు అడ్డుకున్నారంటూ నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించడం మహిళలపై అన్యాయం చేసినట్టేనని అన్నారు. మహిళా శక్తిని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్న ప్రయత్నాలను కాంగ్రెస్ అడ్డుకుంటోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాం బ్రహ్మచారి, కొన్నే రాజు, చిలువేరు వెంకటేష్ గౌడ్, పెద్ద మేన రాజు యాదవ్, జీల సతీష్ యాదవ్, కావటి రాజు, భూక్య శ్రీకాంత్ నాయక్, గుగులోత్ అనిల్ నాయక్, అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ సభ విజయవంతం చేయాలి




**ఏటూరు నాగారం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా భారీ స్థాయిలో సభ నిర్వహించేందుకు ములుగు జిల్లా పాస్టర్స్ కమిటీ సిద్ధమైంది. ఈ మేరకు కమిటీ అధ్యక్షులు రెవ. పి. ఎల్లేశా పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా హంటర్ రోడ్‌లోని అభిరామ్ గార్డెన్‌లో ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఈ సభ జరుగనుంది. దళిత క్రైస్తవులపై జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి క్రైస్తవులు, మత పెద్దలు, సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని రెవ. పి. ఎల్లేశా కోరారు. దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## ఆచార్య జయశంకర్ బడిబాట ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు రెడ్డి



**లింగాల గణపురం, ఏప్రిల్ ,18 (ప్రజాజ్యోతి)** మండలంలోని కుందారం గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆచార్య జయశంకర్ బడిబాట ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2026–27 విద్యా సంవత్సరానికి గాను, జూన్ 6 నుంచి 19 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీని ద్వారా బడి బయట ఉన్న పిల్లలు, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేస్తారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను, బడి మానేసిన వారిని గుర్తిస్తారు.ప్రభుత్వ పాఠశాలల ప్రచారాలు డిజిటల్ తరగతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరిస్తారు. ముందస్తు ప్రణాళిక ఈ ఏడాది ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ / మే నెలలోనే ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తమ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ, చదువుతో పాటు NCC, క్రీడలు, ల్యాబ్ సౌకర్యాలను ఉచితంగా కల్పిస్తున్నామని ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తారు. అమ్మ ఆదర్శ కమిటీల సహకారంతో ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమం ద్వారా 6–14 ఏళ్లలోపు పిల్లలను, ముఖ్యంగా బడికి దూరంగా ఉన్నవారిని పాఠశాలల్లో చేర్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.

## నాయక్ పార్టీ మండల వికలాంగుల అధ్యక్షుడిగా చిర్ర బాబు



**సంగెం, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర బాబు నాయక్ పార్టీ మండల వికలాంగుల అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ నాయకత్వం ఆయనకు బాధ్యతలను అప్పగించింది.తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు చిర్ర బాబు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ధరవత్ సాంబయ్య నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి,వారి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని,పార్టీ బలోపేతానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన చిర్ర బాబుకు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

# భద్రకాళీ ఆలయంలో ప్రత్యేక పూజలు

- స్వామిజీ అనుగ్రహ భాషణం
- ఏకశిలానగరంగా వరంగల్ పేరు మార్పుపై స్వామిజీ పిలుపు





**హనుమకొండ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ను ఈ రోజు ఉదయం గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీ కమలానంద భారతి స్వామివారు సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన స్వామిజీ గారికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త & చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వరరావు, శ్రీ అనంతుల శ్రీనివాస్, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలు,వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామివారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో భక్తులకు అనుగ్రహ భాషణం అందిస్తూ, వరంగల్ ఏకశిలా నగరంగా దేశానికి తలమానికమని, ఈ పవిత్ర భూమిపై జన్మించడం స్థానిక ప్రజల భాగ్యమని తెలిపారు.విదేశీయుల పాలనలో మారిన నగరాల పేర్లను పునరుద్ధరించే ప్రయత్నాల నేపథ్యంలో, వరంగల్ నగరాన్ని "ఏకశిలా నగరం"గా పునర్నామకరణం చేయాలని ప్రజలు కృషి చేయాలని సూచించారు.అలాగే హిందూ సమాజంలో అన్ని వర్ణాల వారిని ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగస్వామ్యం చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, ఈశ్వరుడి సృష్టిలో ఎవరూ ఎక్కువా తక్కువా కాదని స్పష్టం చేశారు. అనంతరం వందలాది భక్తులకు స్వామివారి చేతుల మీదుగా ప్రసాదం అందజేశారు.తదుపరి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి, రేపటి నుండి 10రోజుల పాటు నిర్వహించబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, ధర్మకర్తలు శ్రీ గాదె శ్రవణ కుమార్ రెడ్డి, శ్రీ పాలడుగుల ఆంజనేయులు, పర్యవేక్షకులు శ్రీ కాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం కాంగ్రెస్ నాయకులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి ఆలయాన్ని సందర్శించే భక్తుల కోసం దేవాలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి / సహాయ కమీషనర్ తెలియచేశారు.

## ఆర్పీలతో ఎమ్మెల్యే నాయిని ఆత్మీయ సమావేశం

- మహిళా సాధికారత దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (ప్రజాజ్యోతి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రిసోర్స్ పర్సన్స్ పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలో నిర్వహించిన ఆర్ పిల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని, అవసరమైతే జిల్లా అధికారులతో సమన్వయం చేసి సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్ పి లకు ఏవైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనను సంప్రదించవచ్చని, క్యాంపు కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మడిపల్లిలో గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



**హసన్‌పర్తి,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాలవికాస సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో, దాత అరికిల్ల ప్రియాంక ఆర్థిక సహకారంతో, ఆమె భర్త కీర్తిశేషులు అరికిల్ల శ్రీకాంత్ జ్ఞాపకార్థంగా మడిపల్లి తాగునీటి శుద్ధి కేంద్రం సమీపంలో జలదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాలవికాస సంస్థ గతంలో మడిపల్లిని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి, మొదటి దశలో తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాభివృద్ధికి పునాది వేసిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు.ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో గ్రామ ప్రజలు, బాటసారులు, ప్రయాణికులకు చల్లని మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాత అరికిల్ల ప్రియాంకను సర్పంచ్ అభినందించారు.గ్రామ ప్రజలు కూడా దాతృత్వ గుణాన్ని అలవరుచుకొని ప్రతి సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాంటి సహకారంతోనే గ్రామం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, బాలవికాస మహిళలు, గ్రామ నాయకులు రాజ్‌కుమార్, రాజేందర్, యువకులు, బాలవికాస సమన్వయకర్తలు అలువాల శోభ, బరిగెల రమ, పుల్ల పద్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి... సురక్షితంగా ఇంటికి చేరండి

- అరైవ్ అలైవ్ ప్రచారంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**హసన్‌పర్తి,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమం నాలుగో దశలో ఆరో రోజు కార్యకలాపాలు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ అధికారి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రమాదాల నివారణకు ఇది ఎంత ముఖ్యమో వివరించారు. అనంతరం వారికి పూలు అందజేసి, శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తామని ప్రమాణం చేయించారు. "హెల్మెట్ ధరించడం మీ ప్రాణ భద్రతకు రక్షణ కవచం" అని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యుల కోసం సురక్షితంగా ఇంటికి చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చురుకుగా పాల్గొని వాహనదారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రజలు కూడా పోలీసుల పిలుపునకు స్పందిస్తూ, భద్రతా నియమాలను పాటించేందుకు ముందుకు రావాలని అధికారులు కోరారు.

## వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంపై దృష్టి

- మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్



**పరకాల,ఏప్రిల్ 18, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న డ్రైనేజీ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ సూచించారు. శనివారం 4వ వార్డు, 16వ వార్డు పరిధిలో ముల్లోనికుంట నుంచి వచ్చే వరద నీటిని పాత పోస్టుమార్టం వైపు వెళ్లే ప్రధాన డ్రైనేజీకి మళ్లించే పనులను ఆయన పరిశీలించారు.అదేవిధంగా ఫైర్ స్టేషన్ వెనకాల చేపడుతున్న నూతన సైడ్ డ్రైనేజీ పనులను కూడా సమీక్షించారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, స్థానిక కౌన్సిలర్ బండి శ్రీధర్, సుధమల్ల రమేష్, కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, మున్సిపల్ ఏఈ రంజిత్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఖురేశి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏకు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఇస్రో యువికా 2026' కు ఎంపికైన ఎంజేపి విద్యార్థిని



**ఆత్మకూరు, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** ఇస్రో యువికా 2026కు ఎంజేపి విద్యార్థినీ ఎంపికైంది. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఎంజేపీ పెద్దాపూర్ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని దయ్యాల సహస్ర ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభా వంతులైన విద్యార్థుల ఎంపికలో భాగంగా సహస్ర ఎంపికైనట్లు పేర్కొన్నారు. దీంతో అంతరిక్ష పరిశోధన కేంద్రంలో 15 రోజుల శిక్షణలో పాల్గొననున్నట్లు తెలిపారు. 'ఇస్రో యువికా 2026'కు ఎంపికైన విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉపాధి హామీ పనిలో ఫోటోల విధానాన్ని రద్దు చేయాలి



**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఆజీఏ) అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ గ్రామీణ కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తోందని భారత జాతీయ కాంగ్రెస్ కార్మిక సంఘం ఐఎన్టియుసి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ రెండు పూటల భోజనం అందిస్తున్న ఈ చట్టాన్ని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అమలు చేస్తున్న కేవైసీ విధానం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. పని ప్రదేశాల్లో నెట్ సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ఫోటోలు అప్లోడ్ చేయలేక కూలీలు పనిదిన వేతనాలు కోల్పోతున్నారని అన్నారు. ఫోటో నమోదు కాకపోతే ఆ రోజు కూలి కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తున్న నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త విధానాలను పునర్విమర్శించాలని కోరారు.

# మక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

- **మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్**



**నెక్కొండ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** నెక్కొండ మండల కేంద్రంలో మక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ విమర్శించారు. శనివారం నెక్కొండలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ యార్డులో సుమారు 80 వేల మక్కజొన్న బస్తాలు పేరుకుపోయాయని, కొనుగోలు సకాలంలో జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిలోమీటర్ల మేర ట్రాక్టర్లతో రైతులు రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారని, సమస్య పరిష్కారం కోసం ప్రతిరోజు ధర్నాలు చేస్తున్నా అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నందున పంట తడవకుండా తగినన్ని టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే పంటను అమ్ముకుంటూ నష్టపోతున్నారని పేర్కొన్నారు. రద్దీని తగ్గించేందుకు రెడ్లవాడ, దీక్షకుంట్ల, సూరిపల్లి, అలంకానిపేట, చంద్రుగొండ గ్రామాల్లో అదనపు కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, మార్కెట్ నిర్వహణపై అవగాహన ఉన్న సీఈఓను బదిలీ చేయడం వల్ల సమస్య మరింత జటిలమైందని, వెంటనే సమర్థుడైన అధికారిని నియమించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. వరి, పత్తి పంటలు దెబ్బతిని ఇప్పటికే ఆర్థికంగా కుదేలైన రైతులకు మక్కజొన్న విషయంలోనైనా న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అజయ్ కుమార్ హెచ్చరించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో అనిత




**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఏపీవో అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు ఉదయాన్నే పనులకు హాజరై త్వరగా పనులు పూర్తి చేసుకుని వెళ్లాలని సూచించారు. ప్రతి కార్మికుడి హాజరు నమోదు చేయాల్సి ఉన్నందున ఉదయం 6 గంటలకే వచ్చి హాజరు నమోదు చేసుకోవాలని తెలిపారు.గత రెండు మూడు నెలలుగా చేసిన పనులకు వేతనాలు జమ కాలేదని కార్మికులు ప్రశ్నించగా, వారం నుంచి పది రోజులలోపు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎండల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ గౌతమ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, మేటు వేణు, ఆశా కార్యకర్తలు రజిత, బాపూరావు, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకార్ల సదస్సుకు బయలుదేరిన ఉద్యమకారులు



**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి:** హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉద్యమకారుల సదస్సుకు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున ఉద్యమకారులు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని శాయంపేట సర్పంచ్ చింతల ఉమా రవిపాల్,ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్ మండల అధ్యక్షుడు ఈమ్మడిశెట్టి రవీందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ విజయశాంతి హాజరవుతున్న తరుణంలో భారీ ఎత్తున ఉద్యమకారులం బయలుదేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హానమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గిద్దె మరి సురేష్‌పల్ల బోయిన సారయ్య జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ జిల్లా కోఆర్డినేటర్ తుడుం వెంకటేష్ మండల యూత్ అధ్యక్షుడు ముంజల నాగరాజు గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మండల కోశాధికారి కానుగుల నాగరాజు చల్ల రాజిరెడ్డి శాయంపేట ఉద్యమకా కారుల పోరం గ్రామ అధ్యక్షుడు రంగు మహేందర్ మైలారం గ్రామ అధ్యక్షుడు జోగి రెడ్డి జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి మండల కార్యదర్శి ఎం డి రాజు మహమ్మద్ నాయకులు వనం దేవరాజు అడప ప్రభాకర్ రహీం భాష ఎర్ర తిరుపతిరెడ్డి కోడిమాల సంతోష్‌గాజ రాజేందర్ ఎండి ఉస్మాన్ దూదిపాల రాజిరెడ్డి తుమ్మ ప్రభాకర్ ఉప్పు రాజు జూపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ



**శాయంపేట ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి :** మండలంలోని మాందారిపేట గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టింది. ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం పరకాల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో డ్రైవర్ కండక్టర్ ముగ్గురు ప్రయాణికులకు గాయాలైనట్లు తెలిపారు. వీరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వీరిని అంబులెన్స్ సహాయంతో ఎంజిఎం హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్ లో గాయాలైన బాధితుల దగ్గరకు వెళ్లి బస్సు డ్రైవర్ కుమారస్వామి దగ్గర నుండి ఫిర్యాదు తీసుకొని లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. లారీ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్ రాంగ్ రూట్లో రావడం వల్ల ప్రమాదం జరిగిందని తెలిపారు.

## మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్






**నెక్కొండ, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** నెక్కొండ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో శనివారం విద్యార్థుల కోసం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుంచి 6వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల నుంచి రకరకాల ఆహార పదార్థాలను తీసుకువచ్చి, తోటి విద్యార్థులతో కలిసి పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థులలో చిన్నతనం నుంచే పంచుకునే తత్వాన్ని అలవార్చడానికి, ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కేవలం చదువే కాకుండా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అంజన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, ట్రెజరీ ఆనందరావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో గర్భిణీ ప్రసవం పురుడు పోసిన అంబులెన్స్ సిబ్బంది



**కొడకండ్ల, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి) :** పురిటి నొప్పులతో గర్భిణీ అంబులెన్స్ లో ప్రసవం అయిన ఘటన కొడకండ్ల మండలంలో చోటుచేసుకుంది. కొడకండ్ల అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం కొడకండ్ల మండలం నర్సింగాపురం గ్రామానికి చెందిన బండి రాములమ్మ (36), అనే మహిళ కు పురిటి నొప్పులు రాగా కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి 12 గంటల 8 నిమిషాలకు అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్సు మహిళ ఇంటికి చేరుకుని అంబులెన్స్ లో తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వటంతో అంబులెన్స్ సిబ్బంది (ఈఎంటి) టెక్నీషియన్ బాకీ మల్లేష్ రాములమ్మకు పురుడు పోశారు. రాములమ్మకు మగ శిశువు జన్మించగా తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వారిని పాలకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ మహేందర్ పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం కింద మత్స్య యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక

- **: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** ఇందిరా మహిళా శక్తి పథకం కింద మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీ చైర్మన్ అధ్యక్షతన శనివారం నిర్వహించగా, అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు 40 శాతం సబ్సిడీ కింద కేటాయించిన ఒక మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, రెండు ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు గాను మొత్తం (21) దరఖాస్తు లు రాగా, వాటిలో ముగ్గురు లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా నిష్పక్షపాతంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, డీఎల్సీ కమిటీ సభ్యులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, స్వయం సహాయక సంఘాలు, మహిళలు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న గజవెల్లి ప్రసాద్ ను బి ఆర్ ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన గ్రామ పార్టీ



**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం తిర్మాలయాపల్లి' గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ ప్రత్యేక సమావేశంలోగ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్ అధ్యక్షత న సమావేశం ఏర్పాటు చేసి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్ ను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వం, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గ్రామ పార్టీ కమిటీ ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కమిటీ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో జన గణన 2027 సర్వేను పూర్తి చేయాలి

- జనగణన పై ఎన్యుమరేటర్లకు శిక్షణ
- ప్రతి ఇంటిని ఇన్స్టిట్యూషన్లో ప్రత్యేకంగా పరిశీలించి నమోదు చేయాలి
- సహనం తో ప్రతి ఒక్కరిని జన గణ మన చేర్చే విధంగా కృషి చేయాలి
- అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి** రాయపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగణన 2027 సర్వే చేపట్టడం గురించి ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమమును అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) జీ.సంధ్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన బ్లాక్ పరిధిలో ప్రతి ఇంటిని మరియు ఇన్స్టిట్యూషన్స్ ను పరిశీలించి జనగణన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఇట్టి జనగణనను దేశానికి చేస్తున్న సేవ మాదిరిగా పరిగణించి ఓపికతో, సహనంతో ప్రతి ఒక్కరిని జన గణనలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ రెవిన్యూ డివిజనల్ అధికారిని టి. సుమ మండల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ , ఎంపీడీవో కిషన్ నాయక్, ఎంఈఓ శ్రీనివాస్, స్థానిక హెచ్ఎం జి కృష్ణమూర్తి , మండల గిర్దవార్ చంద్రమోహన్ , ఎంపీఎస్ఓ కళ్యాణ్ టెక్నికల్ అసిస్టెంట్ సబా అమరిన్ , ఫీల్డ్ ట్రైనర్స్ రమేష్ మరియు సురేష్ బాబు , జిపిఓ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మోటర్ ప్రారంభించిన కాంగ్రెస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు



**మహాముత్తారం ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి** మండలంలోని పోలంపల్లిలో సర్పంచ్ కొండగొర్ల బాపు త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తూ కొత్త మోటర్ ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా పాత బోర్ మోటార్ పనిచేయకపోవడం ద్వారా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని సర్పంచి దృష్టికి తీసుకేళ్ళగా వెంటనే స్పందించి కొత్త బోర్ మోటర్ ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు.గ్రామ ప్రజలు సర్పంచ్ బాపుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రామినేని పూజిత కృ ష్ణంరాజు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మానేటి బాపు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరాజం, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి నిరసన



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 18,** బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బిజెపి శ్రేణులతో కలిసి మండల అధ్యక్షుడు రాహుల్ గాంధీ చిత్రపటాలను పట్టుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్ పార్టీ అడ్డుకోవడం అప్రజాస్వామీకం అని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని దృఢ సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో బిల్లు ప్రవేశపెడితే దానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం వచ్చిన నాటి నుండి దేశాన్ని విచ్ఛిన్న చేస్తూ అనేక దృశ్చర్యలకు పాల్పడుతుందని వెంకటేష్ గౌడ్ మండిపడ్డారు. అనంతరం రాహుల్ గాంధీ చిత్రపటాలను తగలబెట్టే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రావుల రాకేష్ మైదాన్ శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య రాయిని శ్రీనివాస్ చింతల రాజేందర్ గుండా మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి గ్రామంలో తీరనున్న నీటి కష్టాలు

- ముందస్తు ప్రణాళిక తో బోరింగ్ పంపు ఏర్పాటు చేసిన సర్పంచ్ శ్రావణి-శ్రీనివాస్

**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**మండలంలోని కాట్రపల్లి గ్రామంలో రాబోయే వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు,బాటసారుల దాహార్తిని తీర్చేందుకు నూతనంగా బోరింగ్ పంపును ఏర్పాటు చేశారు.శనివారం రోజున గ్రామ సర్పంచ్ శ్రావణి–శ్రీనివాస్ ఈ బోరింగ్ పంపు సెట్టును ఫిట్టింగ్ చేయించి,పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి మాట్లాడుతూ..ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.బాటసారులకు సైతం ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి,ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి,వార్డు సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

- మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది కాంగ్రెస్
- మహిళా లోకానికి తీవ్ర అన్యాయం చేసింది, ద్రోహం చేసింది కాంగ్రెస్
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్





**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి**మహిళల అభ్యున్నతికి, సాధికారత కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెడితే కాంగ్రెస్ మరియు ఇండీ కూటమి నేతలు అందరూ కలిసి మహిళా బిల్లును అడ్డుకుని బిల్లు పాస్ కాకుండా ద్రోహం చేయడాన్ని నిరసిస్తూ శనివారం రాయపర్తి మండల కేంద్రము లో భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ శుక్రవారం రోజున పార్లమెంట్ సాక్షిగా మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించింది అని తెలిపారు.మహిళలకు కాంగ్రెస్ పార్టీ నమ్మక ద్రోహం చేసింది అని,ధేశ చరిత్ర లో నిన్నటి రోజు బ్లాక్ డే అని అని తెలిపారు.చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుని మహిళాలోకానికి తీవ్ర అన్యాయం చేసింది అని, వెంటనే కాంగ్రెస్ పార్టీ మరియు ఇండీ కూటమి నేతలు క్షమాపణలు చెప్పాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు గత కొన్నిరోజులుగా 33శాతం మహిళా మహిళా బిల్లు ను అమోదింపజేసి మహిళలను చట్ట సభల్లో అడుగు పెట్టించి నారీ శక్తి ని భారత్ అభివృద్ధి లో భాగస్వాములు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంటే మహిళల అభివృద్ధి ని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ మరియు ఇండీ కూటమి నేతలు మహిళా బిల్లును అడ్డుకుని తాము మహిళా ద్రోహులమని మరో సారి నిరూపించుకున్నారని తెలిపారు.మహిళా లోకం మొత్తం ఏకమై కాంగ్రెస్ పార్టీ ని దేశంలో లేకుండా తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వడ్లకొండ రవి గడ్డం నరేందర్ రావుల అనిల్ సీనియర్ నాయకులు మైస మహేందర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మందపూరీ రాజు మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ మండల ఉపాధ్యక్షులు వీరబ్రహ్మం గోరంట్ల ప్రభాకర్ గటికల్లు గ్రామ ఉప సర్పంచ్ చిర్ర నాగరాజు భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ యువ మోర్చా మండల నాయకులు బండారి దినేష్ జక్కుల సందీప్ యాదవ్ సిద్దు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన 2027 శిక్షణ కార్యక్రమం



**చిట్యాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 18,** మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనగణ న 2027 పేస్ వన్ 38 సబ్బులతో కూడిన బ్యాచ్ వన్ ఎన్ యు మారేటర్స్ శిక్షణ కార్యక్రమాన్ని చార్ట్ అధికారి తహసిల్దార్ టి వసంతరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 2021 లో జరగాల్సిన జనాభా గణన కోవిడ్ 19 ఇతర కారణాల వలన జాప్యం జరిగిందని ఇప్పుడు సెన్సస్ 2027 పేరుతో జనాభా గనన రెండు ప్రధాన దశల్లో జరుగుతుందని అన్నారు. మొదటి దశ ఏప్రిల్ – సెప్టెంబర్ 2026 ఇళ్ల జాబితా గృహ గణన, రెండవ దశ ఫిబ్రవరి 2027 జనాభా గణన ప్రధాన తేదీ మార్చి ఒకటి 2027 అర్ధరాత్రి సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని దేశవ్యాప్తంగా లెక్కింపు చేస్తారని తెలిపారు. సెన్సస్ అదనపు చార్ట్ అధికారి ఎంపీడీవో పి జయశ్రీ మాట్లాడుతూ డిజిటల్స్ సెన్సెస్ భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ జనాభా గణన ను గణన దారులు మొబైల్ యాప్ ల ద్వారా డేటాను సేకరిస్తారని తెలిపారు స్వయంగా ఆన్లైన్ పోర్టల్ (se.cenusus. gov. in) ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని కలిగి ఉంటుందని అన్నారు. కుల ఆధారిత గణన 1931 గణన 1931 తర్వాత మొదటిసారిగా ఈ సెన్సస్ లో కుల వివరాలను కూడా పొందుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్స్ గా ఎంపికైన ఉపాధ్యాయులకు తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ ట్రైనర్స్ ప్రవీణ్ కుమార్ కల్పన ఎంపీ ఎస్ఓ సాయికిరణ్ గిర్ధవర్ రాజేందర్ జిపిఓ రాజు టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ

**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** కాకతీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామ్ రాజ్ తెలిపారు. గంధం భవ్య శ్రీ ఫోటో ఎగ్జిబిషన్ విభాగంలో ప్రధమ బహుమతి .. ఆకుల కావ్య మోనో యాక్షన్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి... యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసన్నారాయణ చేతులు మీదుగా బహుమతి తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ అధ్యాపకులు రవీందర్ రాజకుమార్ సురేష్ ప్రవీణ్ శేషు మధు తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## తాసిల్దార్ ఎస్ఐ లను కలిసిన ఆల్ పెన్షనర్ అసోసియేషన్ నాయకులు





**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18** ఇటీవల గణపురం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ అద్లూరి రాజేశ్వరరావు, ఎస్ఐ బొరగల అశోక్ లనుఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు పుప్పాల రామారావు మార్త రమణయ్య రేగూరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పోతుగంటి శశిధర చారి, ప్రిన్సిపల్ పోతుగంటి స్వప్న చారి దంపతులు శనివారం దాన బస్తాలను అందజేశారు. వారి 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతలకు దాన బస్తాలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కోట గుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన శశిధరాచారి, స్వప్న దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మహిళా బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం..!

- -సంగెం మండల బీజేపీ అధ్యక్షుడు డి.చంద్ర మౌళి(సి.ఎం)



**సంగెం,ఏప్రిల్18 (ప్రజాజ్యోతి):** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం పై బీజేపీ సంగెం మండల పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..కాంగ్రెస్ తీరును తీవ్రంగా ఖండించారు.

**మహిళల భవిష్యత్తుపై దాడి:** మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అంటే అది కేవలం రాజకీయ నిర్ణయం కాదని,మహిళల ఉజ్వల భవిష్యత్తుపై కాంగ్రెస్ చేస్తున్న దాడి అని ఆయన విమర్శించారు.దశాబ్దాలుగా "మేము మీకోసం" అంటూ మహిళలను మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం నేడు దేశం ముందు బయటపడిందని ధ్వజమెత్తారు.

**ఓటు బ్యాంకు రాజకీయాలు:** నారి శక్తిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే కాంగ్రెస్ ఆలోచనా ధోరణికి ఇది చివరి హెచ్చరిక అని చంద్రమౌళి పేర్కొన్నారు.

ఈ దేశ మహిళలు మౌనంగా ఉండే రోజులు పోయాయి.నేడు వారు నిర్ణయం తీసుకునే శక్తిగా ఎదిగారు. పార్లమెంటులో ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అవకాశాలు పెంచుతామని స్పష్టంగా చెబుతున్నా,వారి ఎదుగుదలను అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో చెరిగిపోని మచ్చగా మిగిలిపోతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

**మహిళలే బుద్ధి చెబుతారు:** మహిళా నాయకత్వాన్ని తక్కువ చేసి చూపిస్తున్న వారికి దేశంలోని నారిశక్తి త్వరలోనే తగిన సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. మహిళల ఎదుగుదలకు ఆటంకంగా మారిన కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదని చంద్రమౌళి స్పష్టం చేశారు

## "మన పెరడు-మన ఆరోగ్యం"..సేంద్రియ సాగుకు శ్రీకారం..!

- -సంగెం రైతు వేదిక వద్ద రైతులకు ఉచితంగా విత్తనాల కిట్ల పంపిణీ..
- -ఉద్యానవన శాఖ ప్రజ్వల్ FPCL(మారి సంస్థ)సంయుక్త ఆధ్వర్యంలో కూరగాయల సాగుపై అవగాహన



**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):** మండలంలోని రైతు వేదిక వద్ద హార్టికల్చర్ ప్రజ్వల్ ఎఫ్.పి.సి.ఎల్(మారి సంస్థ),BCI ప్రాజెక్ట్,ఉద్యానవన శాఖ సమన్వయంతో చిన్న,సన్నకారు రైతులకు ఐదు రకాల కూరగాయలు,ఆకుకూరల విత్తన కిట్లను పంపిణీ చేశారు.రైతులు తమ ఇంటి పరిసరాల్లో లేదా తమకున్న ఒకటి,రెండు గుంటల పొలంలో సొంతంగా కూరగాయలు పండించుకోవాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని చేపట్టామని,మార్కెట్లో దొరికే రసాయన కూరగాయలకు బదులుగా,సేంద్రియ (Organic)పద్ధతుల్లో పండించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు తెలిపారు.ముఖ్యంగా గృహిణులు 'కిచెన్ గార్డెన్'ద్వారా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తమ కుటుంబానికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంపిణీ చేసిన విత్తనాలను ప్రభుత్వం స్వయంగా 'ఫౌండేషన్ సీడ్' రూపంలో సరఫరా చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి(HEO)వేణు కుమార్ మాట్లాడుతూ..అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఇంటి పెరట్లో కూరగాయల మొక్కలు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ పీయు మేనేజర్ ఆయేషా,ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ రమేష్,ప్రజ్వల్ సిబ్బంది,అధిక సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రతిపక్షాల ద్వంద్వ వైఖరి

- బీజేవైఎం కళాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18** గణపురం మండల కేంద్రం లో బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మాట్లాడుతూ లోక సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీలు ప్రదర్శిస్తున్న వైఖరి వారి ద్వంద్వ రాజకీయాల్ని బహిర్గతం చేస్తోంది. ఒకవైపు మహిళల సాధికారత గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూనే, మరోవైపు వారికి న్యాయమైన రాజకీయ హక్కులు కల్పించే బిల్లును అడ్డుకోవడం పూర్తిగా అవాస్తవం, అసహ్యకరమైన రాజకీయ ధోరణి.దేశంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలంటే ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయాలకు అందరూ మద్దతు ఇవ్వాలి. కానీ ప్రతిపక్షాలు మాత్రం స్వప్రయోజనాల కోసం, రాజకీయ లాభాల కోసం మహిళల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయి. ఇది దేశ మహిళలను అవమానపరచడమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్య.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. మహిళల హక్కుల విషయంలో ప్రతిపక్షాల అసలు ముఖం ఇప్పుడు బయటపడింది. మహిళల అభివృద్ధికి అడ్డంకులు సృష్టించే వారి ప్రయత్నాలను దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు తమ తప్పును గుర్తించి, మహిళల హక్కులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## బుద్దారం బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 18** గణపురం మండలంలోని బుద్దారం బస్టాండ్ ఆవరణలో శనివారం చలివేంద్రాన్ని బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారబోయిన ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి అజయ్, భాస్కర్, నారాయణ, మురళీ వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉద్యమకారుల సదస్సుకు తరలివెళ్లిన సంగెం మండల నాయకులు..!



**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని సికింద్రాబాద్,తార్నాక మర్రి కృష్ణారెడ్డి హాల్ లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం(TUF)రాష్ట్ర సదస్సుకు సంగెం మండలం నుండి ఉద్యమకారులు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ సీనన్న పిలుపు మేరకు,ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల నాయకులు ఈ కార్యక్రమానికి బయలుదేరారు.తరలివెళ్లిన వారిలో జిల్లా TUF ఉపాధ్యక్షులు పెండ్లి మైపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు కౌడగాని శంకర్రావు,యం.డి.మైనుద్దీన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీడియా ప్రతినిధి ఎండి.మహబూబ్ పాషా,మండల TUF ఉపాధ్యక్షులు నాసం ఎల్లయ్య,పచ్చిమట్ల రమేష్,బెజ్జంకి సదానందం,రావుల సదానందం,తోట లక్ష్మీనారాయణ,ఇమ్మడి సంపత్,ఇమ్మడి ఎల్లయ్య,గడ్డం రవి,బందెల ఐలయ్య,మైనుద్దీన్,నల్లతీగల విజేందర్,సదిరం కొమ్మలు,జనగాం బిక్షపతి తదితరులు ఈ రాష్ట్ర స్థాయి సదస్సుకు బయలుదేరిన వారిలో ఉన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- “హెల్మెట్ – మీ ప్రాణ రక్షకుడు
- సీటు బెల్ట్ – మీ కుటుంబానికి భరోసా”
- భద్రతే ప్రాణ రక్షణ
- పస్రాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు



**గోవిందరావుపేట( పస్రా )/ములుగు ప్రజాజ్యోతి** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, ట్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి. కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. “మేము దగ్గర్లోనే వెళ్తున్నాం”, “ఇక్కడే స్థానికం” వంటి సాకులు చెబుతూ హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు వాహనదారులకు స్పష్టంగా తెలియజేసిన ముఖ్య విషయాలు:
హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారికి తప్పనిసరి.
కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి.
ట్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం.
రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరం
ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.
ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రత నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరిమానాలు మాత్రమే కాకుండా, లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.
అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట.
రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో జీవితాలను మార్చేస్తాయి. చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి దారి తీస్తుంది. కాబట్టి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తన ప్రాణం మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా రక్షించాలి.
ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన
“హెల్మెట్ – మీ ప్రాణ రక్షకుడు
సీటు బెల్ట్ – మీ కుటుంబానికి భరోసా”
పోలీసుల సూచనలు కేవలం నిబంధనలు కాదు... అవి మీ జీవితాన్ని కాపాడే రక్షణ కవచం.
ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

- భాజపా మండల అధ్యక్షులు రవికుమార్



**పాలకుర్తి ఏప్రిల్ 18/ ప్రజా జ్యోతి /** మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ మహిళ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి, బిల్లు అడ్డుకోవడం భాజపా మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రతిపక్ష కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి పాల్గొని మాట్లాడు తూ దేశంలో పురుషుల కు సమానంగా స్త్రీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని వారికి మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడితే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారని, నియోజకవర్గాల పునర్విభజన చట్టం జరపాలని బిల్లు ప్రవేశపెడితే కాంగ్రెస్ అడ్డు ఉంటుందని, ఈ చట్టం ప్రకారం గతంలోనే విభజన జరిగిందని ప్రజలకు మేలుకొలిపే బిల్లులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడంసరికాదని దేశంలో ఉన్న దాదాపు 70 కోట్ల మహిళలు ఈ విషయాన్నిగమనిస్తున్నారని తెలిపారు.రానున్న రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ దుబ్బ రాజశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కడుదుల నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవ రాజ్, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్,మండల కార్యదర్శి ఈర్ల రాజు, పెంతల మహేందర్, కాసాని సత్తయ్య, పెదగోని రాజు, చిక్కుడు అశోక్, మొగిలి వంశీ, వేమునూరి శ్రీనివాస్, ఇలవెల్లి యాకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 17వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలి..!

- -తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోల్తి కిరణ్ గౌడ్ డిమాండ్



**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఈసారి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోల్తి కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు.శనివారం రోజున ఆయన మాట్లాడుతూ..గత నెల 25న బొల్లికుంటలోని మహాలక్ష్మి గార్డెన్‌లో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వివరాలను వెల్లడించారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశీలకులుగా విచ్చేసిన గుడిపాటి శ్రీధర్ రెడ్డి,కంచె రవి ల సమక్షంలో అధ్యక్ష ఎన్నికపై చర్చ జరిగిందని తెలిపారు.గత కొన్నేళ్లుగా డివిజన్ రాజకీయాల్లో బీసీలకు తగిన గుర్తింపు లభించడం లేదని,సామాజిక న్యాయం ప్రకారం ఈసారి అధ్యక్ష పదవి బీసీ నాయకులకే ఇవ్వాలని కోరారు.పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా,గత 20–25 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న సీనియర్ కార్యకర్తలకు,నాయకులకు మాత్రమే పదవి ఇవ్వాలని పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పసునూరి సాల్మన్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కడిదెల రాజు(గాడిపెల్లి), రవి (వసంతపురం), వెంకన్న (ధూపకుంట ),రాజు (స్తంభంపెల్లి) సీనియర్ నాయకులు పాల్గొన్నారని పేర్కొన్నారు.అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న 25 మంది అభ్యర్థుల జాబితాను పరిశీలకులు ఇప్పటికే అధిష్టానానికి పంపారని, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూల నిర్ణయం తీసుకోవాలని కిరణ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు

# ఈర్య తండా అంగన్‌వాడీలో ఘనంగా పోషణ్ పఖ్వాడా





**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని ఈర్య తండా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ కె.రాధ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ రాధ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు, పాలు, గుడ్లు మరియు మిలెట్స్ చిరుధాన్యాలు తప్పనిసరిగా ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. వీటి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆమె వివరించారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్ సరోజన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహార పదార్థాలను వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఎత్తు, బరువు కొలతలు తీశారు. అలాగే వివిధ రకాల పోషక పదార్థాలతో కూడిన ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ

- నెల్లుట్ల రవీందర్ రావు ఆధ్వర్యంలో యముడు వస్తాడని కళా ప్రదర్శన



**లింగాల గణపురం ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )** నెల్లుట్ల ఫౌండేషన్వ్యవస్థాపకులు రవీందర్ రావు ఆధ్వర్యములోజనగామ కూడలి వద్ద హెల్మెట్ పెట్టకపోతే, యముడొస్తాడు కళా ప్రదర్శన జనగామ వెస్ట్ డిప్యూటీ జోన్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ రాజా మహేంద్ర నాయక్ జనగామ ఏసీపీ సబ్ ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ ,పోలీస్ సిబ్బంది 150 వరకు పాల్గొన్నారు కార్యక్రమంలో ఫౌండేషన్ కళాకారులు వంగ వెంకటేశ్వర్లు యమధర్మరాజు గా శ్రీరామ్ శ్రీనివాస్, చిత్ర గుప్త పాత్రలో ప్రదర్శన ఇచ్చారు

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు



**మహా ముత్తారం, ఏప్రిల్ 18. ప్రజా జ్యోతి** మండలంలోని పోలారం గ్రామపంచాయితీలో శనివారం విద్యుత్ అధికారులు వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా నూతనంగా 25 కెవి ఏ సింగిల్ ఫేజ్ గృహాలలో వినియోగం కోసం అమర్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబాల రాంబాబు ఏ ఈ గుర్రం ప్రశాంత్ రెడ్డి అసిస్టెంట్ లైన్ మెన్ రమేష్ సిబ్బంది రత్నకర్ రాజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

- సర్పంచ్ బొమ్మ పావని-యుగేందర్ గౌడ్



**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి ):**మండలంలోని చింతలపల్లి గ్రామంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామంలోని ప్రజలకు,ప్రయాణికులకు తాగు నీటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ బొమ్మ పావని–యుగేందర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.శనివారం రోజున చింతలపల్లి బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మ పావని యుగేందర్ మాట్లాడుతూ..ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో,బస్టాండ్ వద్ద వేచి ఉండే బాటసారులకు,కూలీలకు స్థానికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో తమ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి,ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ తీసుకున్న ఈ తక్షణ నిర్ణయం పట్ల గ్రామస్తులు,ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 20 నుండి మార్కెట్లో మక్కలు కొనుగోలు పున ప్రారంభం

- మక్కజొన్నల కొనుగోలుకు నిబంధనలు గేట్ ఎంట్రీ తప్పనిసరి
- మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఈనెల 20 నుండి నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో మొక్కల కొనుగోలు ప్రారంభం కానున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలాజీ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా నర్సంపేట మార్కెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఈనెల 20వ తేదీ నుండి మొక్కజొన్నలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లోకి అనుమతించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.ఇకపై రైతులు వ్యాపారస్తులు తమ ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ కు తీసుకు రాగానే గేటు వద్ద ఉన్న గేట్ ఎంట్రీ రిజిస్టర్ లో నమోదు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు.నమోదు చేసిన తర్వాత మాత్రమే యార్డులోకి ప్రవేశం కల్పించబడుతుందని ఉన్నారు. మొక్కజొన్నలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను పాటిస్తూ మార్కెట్ కమిటీకి సహకరించాలని రైతులను వ్యాపారస్తులను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కోరారు.

## నూతన పార్టీ ఆవిష్కరణ సభకు వేలాదిగా తరలిరండి



**నర్సంపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**నర్సంపేట తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయకుడిని తెలంగాణలో ఉండే వీరనారీమణులందరికీ సంఘటితం చేసే విధంగా నా మొదటి ప్రాధాన్యత మహిళల యొక్క స్థితిగతులను పెంపొందించే విధంగా ఉంటుందని అదేవిధంగా యువతకి పెద్దపీట వేసి మహిళల యువత యొక్క ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతులను పెంపొందించడానికి సామాజిక తెలంగాణ ధ్యేయంగా సర్వోదయ తెలంగాణ సాధన లక్ష్యంగా నూతన రాజకీయ వరవడి దిశగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో 25వ తారీకు రోజున ఉదయం 10 గంటలకు నూతన పార్టీ ఆవిష్కరణ సభని వేలాదిగా నర్సంపేట బిడ్డలందరూ తరలి వెళ్లి విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాను అదేవిధంగా యువ మహిళ నారీమణులతో కలిసి పోస్టర్ల అవిష్కరణ చేసిన డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయకులు

## స్వచ్ఛమైన నీటిని అందించడమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

- వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామంలో ఇటీవల పర్యటన లో తండా ప్రజల విన్నపం మేరకు ప్రజా ప్రయోజనార్థం తండా ప్రజలకు ఉచిత మినరల్ వాటర్ అందించాలనే లక్ష్యంతో ఐ ఐ టి ఖరాగపూర్ హైదరాబాద్ చాప్టర్ మరియు కృషి విజ్ఞాన్ కేంద్రా మామూనూర్ వాళ్లు వాటర్ ప్లాంట్ మిషన్ ఇవ్వగ,దాని ఏర్పాటు చేయడానికి ఒక రూమ్ అవసరం కాగా, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూమ్ నిర్మాణం చేపట్టి, శనివారం వారితో కలిసి ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ మండల పార్టీ నాయకులు ఏలె సుందర్, లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు సుధం మహేందర్, చిన్నపాక, రాంబాబు, పెరటి యాదవ రెడ్డి, చందు రామ్, పోతుల కొమురుమాళ్ళు, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, చందు లక్ష్మన్, ఐత జంపి,స్థానిక నాయకులు స్థల దాత గుగులోత్ సింగ్యా అయిన స్థానిక సర్పంచ్ గుగులోత్ రమేష్, ఉప సర్పంచ్ తేజవత్ గోవింద్, పార్టీ ముఖ్య నాయకులు గౌస్ నాయక్, బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- - ములుగు జిల్లా ప్రజలకు పిలుపు
- - జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, అలాగే రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చలో ఇందిరా పార్క్ పేరుతో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బిసి జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం వల్ల తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని, చాలా కుటుంబాలు అప్పులు చేసి పిల్లలకు విద్య అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆర్టీఈ చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని,పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు.అందువల్ల రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు,తల్లిదండ్రులు,యువత,ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన విద్య అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు,మెరుగు రాజు,ఎండి పాషా,నాయకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలను నివారించడంలో ప్రజలు భాగస్వాములు కావాలి



**ఏటూరు నాగారం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** ఏటూరు నాగారంలో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహణతెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా శనివారం ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఉన్న జీసీసీ హెచ్ పీ గ్యాస్ ఏజెన్సీలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ గోదాముల్లో సంభవించే ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరంగా తెలియజేశారు.అగ్నిమాపక అధికారులు గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా నిల్వ చేయడం, ప్రమాదం జరిగినప్పుడు పాటించాల్సిన సూచనలు, అలాగే ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగించే విధానం గురించి ప్రాక్టికల్ గా వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్పందించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ, టోల్ ఫ్రీ నెంబర్ 101తో పాటు స్థానిక అగ్నిమాపక కేంద్రం నంబర్ 8712685772పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా “సురక్షిత పాఠశాలలు – సురక్షిత ఆసుపత్రులు, అగ్నిమాపక భద్రతపై అవగాహన కలిగిన సమాజం”ఈ సంవత్సరం ప్రజలకు వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అగ్నిప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పి. శ్రీనివాస్, సిబ్బంది చి. రవి, కుమార్, రాజేందర్, మధుసూదన్, గోదాం సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మహిళల ఓటు హక్కుపై కేంద్రం కుట్ర.. భూక్య గోపాల్ నాయక్ ధ్వజం



**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల ఓటు హక్కుకు భంగం కలిగిస్తూ, వారి హక్కులను కాలరాస్తోందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.దక్షిణాది రాష్ట్రాల్లో 40 ఏళ్ల లోపు వయస్సున్న కోడళ్ల ఓటు హక్కును తొలగించాలని కేంద్రం ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసిందని, ఇది మహిళా లోకాన్ని అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్రతోనే మహిళా బిల్లు ముసుగులో డిలిమిటేషన్ అంశాన్ని కేంద్రం ముందుకు తెచ్చిందని, అయితే పార్ల మెంటులో ఆ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమని ఆయన అభివర్ణించారు.దేశంలో మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు.బిజెపి ప్రభుత్వం డిలిమిటేషన్ సాకుతో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంలో పూర్తిగా విఫలమైంది. మహిళా అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.నేటి బిజెపి పాలనలో మహిళలను కించపరుస్తూ, వారిని అవమానాలకు గురి చేస్తున్నారని గోపాల్ నాయక్ మండిపడ్డారు. ఇప్పటికైనా చట్టవిరుద్ధ చర్యలు మానుకోవాలని, లేనిపక్షంలో రాబోయే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పక్షాన కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రం గా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్‌తో ముడిపెట్టడం దురుద్దేశపూరితం



**వర్ధన్నపేట ఏప్రిల్ 18, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ మరియు డిలిమిటేషన్ బిల్లులపై శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధానాలపై ఈ సమావేశంలో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును డిలిమిటేషన్‌తో ముడిపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిందని ఆరోపించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే నిజమైన ఉద్దేశం ఉంటే, బిల్లును విడిగా ప్రవేశపెట్టాల్సిందని పేర్కొన్నారు. అలా చేసి ఉంటే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చి మహిళలకు న్యాయం జరిగేదని అన్నారు. డిలిమిటేషన్ అంశాన్ని బిల్లుతో అనుసంధానం చేయడం వల్ల ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విస్తృత చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సిందని సూచించారు. ప్రతిపక్షాలు డిలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తాయని తెలిసినా, అదే సందర్భంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని కేంద్రం ప్రయత్నించిందని విమర్శించారు. మహిళా బిల్లును ఎవరూ వ్యతిరేకించలేదని, డిలిమిటేషన్‌పై ఉన్న అభ్యంతరాల కారణంగానే బిల్లు ముందుకు సాగలేకపోయిందని స్పష్టం చేశారు. ఈ పరిణామాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రధాని రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, జిల్లా నాయకుడు ఈగ దామోదర్, మండల నాయకులు గుంటీ కుమారస్వామి, లింగం రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమం 6వ రోజున తరిగొప్పులలో హెల్మెట్ల పంపిణీ – పోలీసుల బైక్ ర్యాలీ

- ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరి
- రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన
- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్
- సురక్షిత ప్రయాణమే లక్ష్యం – “అరైవ్ అండ్ అలైవ్” సందేశం
- ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం
- జాగ్రత్తగా డ్రైవ్ చేయండి
- మీ భద్రత మీ చేతుల్లోనే – రూల్స్ పాటించడం అవసరం









**తరిగొప్పుల ఏప్రిల్ ప్రజాజ్యోతి :** 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మరియు “అరైవ్ అండ్ అలైవ్” రోడ్డు భద్రత కార్యక్రమం 6వ రోజున తరిగొప్పులలో సీఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో అంగడి సెంటర్ లో ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సీఐ అబ్బయ్య తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి మరియు సర్పంచ్ జ్యోతి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించి, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ అబ్బయ్య మాట్లాడుతూ, “ప్రజల ప్రాణ భద్రతే మా ప్రథమ కర్తవ్యము. హెల్మెట్ ధరించడం ఒక్క నియమం కాదు... ప్రాణాలను కాపాడే అలవాటు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలి. ‘అరైవ్ అండ్ అలైవ్’ భావనతో ప్రతి ఒక్కరూ సురక్షితంగా వెళ్లి, సురక్షితంగా తిరిగి రావాలి” అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై రాజయ్య, కానిస్టేబుల్ కానుకరాజు వెంకటేష్ తదితర పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంధం గుంట హద్దులు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**లింగాల గణపురం, ఏప్రిల్, 18 (ప్రజాజ్యోతి )** నెల్లుట్ల గ్రామంలోని సర్వే నెంబర్ 670 గల బందం కుంట బౌండరిలును ఏర్పాటు చేయాలనీ గ్రామ పంచాయతీ పాలకవర్గం మొదటి సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వగ నేడు స్థానిక సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, పాలక వర్గం ఎండీ. జబ్బర్, మండల సర్వేయర్ నరేష్‌నాయక్ ల సారథ్యంలోని సర్వేయర్ల బృందంతో సంబంధిత సర్వే నెంబర్ ని మరియుచుట్టూ గల పట్టా భూమి సర్వే నెంబర్లను సర్వే చేసి హద్దులను గుర్తించారు తదుపరి అట్టి 670 సర్యే నెంబర్ చుట్టూ హద్దు రాళ్లను నిర్ధారించి తదుపరి మంగళవారం రోజున ప్రభుత్వ సర్వే నెంబర్ గల కుంట బౌందరిని ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఈ సందర్భంగా సర్యేకు సహకరించన చుట్టూ పక్కల రాతులకు సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ధన్యవాదములు తెలిపినారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కొయ్యడ అనిల్ గౌడ్, గొరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, బత్తిని వేణు గౌడ్, మరియు గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్, చిట్ల నరేందర్ రెడ్డి , చిట్ల సతీష్‌రెడ్డి,నల్ల మైసయ్య,కాటం రాజశేఖర్, కొత్తకొండ గంగాధర్, శివాత్రతి వెంకటేష్‌గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళా బిల్లు అడ్డగింత పై బీజేపీ గర్జన..ధర్మారంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం..!

- -కాంగ్రెస్ పార్టీది మహిళా వ్యతిరేక వైఖరి..
- -16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్



**సంగెం,ఏప్రిల్18(ప్రజాజ్యోతి ):** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఎంపీలు చేసిన ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తూ,శనివారం రోజున 16వ డివిజన్ ధర్మారంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ మాట్లాడుతూ..మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక బిల్లును అడ్డుకోవడం దేశ మహిళల హక్కులపై జరిగిన దాడిగా అభివర్ణించారు.బయట మహిళా సాధికారత గురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం నిండు చట్టసభలో బయటపడిందని ఆమె మండిపడ్డారు.మహిళల ఎదుగుదలకు, వారి శ్రేయస్సుకు బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళా శక్తికి పెద్దపీట వేస్తున్నామని గుర్తు చేశారు.అదెవిదంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి మహిళల అభివృద్ధి ఇష్టం లేదని,కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఆ పార్టీ బిల్లులను అడ్డుకుంటోందని విమర్శించారు.ఈ నిరసనలో 15వ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్,జిల్లా సీనియర్ నాయకులు అరే కుమారస్వామి,సుంకరి రాజు,జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ల్యాద రాజేష్,డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,స్థానిక మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్



**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కేంద్రానికి చేరుకొని, రైతులు విక్రయానికి తెచ్చిన మక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మక్కల మద్దతు ధరను క్వింటాకు రూ.2,400 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తక్కువ ధరకు అమ్ముకొని దళారుల చేతిలో మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సీఈవో చిట్టె రవి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, బండి మల్లయ్య, బండి సారయ్య, సొసైటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండలంలోని పిఆర్ఎంఆర్ గార్డెన్ లో చిట్యాల,టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం 20 న మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి రైతు భరోసా పథకానికీ సంబంధించిన నిధులు విడుదల చేయడానికి కాటారంమండలంలోని నస్తూరిపల్లి లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని. ఈ సభకు నియోజకవర్గంలోని రైతులను,ప్రజలను, మహిళా సంఘాల సభ్యులను, మహిళా లను అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా అందరూ సమిష్టిగా కృషిచేసి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అన్నారు.సభకు వచ్చే ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రజా ప్రతినిధులు, సర్పంచులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పిటిసిలు పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,ముకిరాల మధువంశీకృష్ణ, రత్నాకర్ రెడ్డి,దొంతుల శ్రీనివాస్,కత్తి సంపత్, ఏఎంసీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు,సర్పంచులు కూర వెంకట రాజిరెడ్డి, అంబాల కిరణ్,గంధం సారయ్య,పొన్నం సాంబయ్య,నేరెళ్ల రామకృష్ణ,గునిగంటి రజిని మహేందర్,నాంపల్లి వీరేశం,పచ్చిక దిలీప్ రెడ్డి,వ్యాసనవేణి శ్రీలేఖ సతీష్ రావు,కుర్రె మల్లయ్య,వంగ మమత శ్రీధర్,మాధం కొమురయ్య,శాస్రాల కిరణ్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**వర్ధన్నపేట ఏప్రిల్ 18, ప్రజాజ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కేంద్రంలో శనివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించి దళిత రత్న అవార్డు గ్రహీత తుళ్ళ రవి ని సన్మానించారు. వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సేవలందిస్తున్న తుళ్ళ రవి సేవలను ప్రశంసిస్తూ నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు ఏరెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, టౌన్ అధ్యక్షుడు చెరిపెల్లి బాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, చెన్నరాజు, తుమ్మల కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి తుళ్ళ రవి చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# భారతదేశ జన గణనను విజయవంతం చేయాలి

- --ఎమ్మార్వో దండు శ్రీనివాస్





**మహాముత్తారం,ఏప్రిల్ 18. ప్రజాజ్యోతి** మండలంలో త్వరలో జరిగే జన గణన లో ఎంపిక చేయబడిన ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్ ల మూడు రోజుల మొదటి విడత శిక్షణ సమావేశం మహాముత్తారం ఉన్నత పాఠశాల లో ప్రారంభం అయింది . సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ భారతదేశ జనాభా గణన కమిషనర్ ఆదేశం మేరకు మే 11 నుండి జూన్ 9 వరకు జరగబోయే ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన కార్యక్రమం భారతదేశ ప్రజల ప్రయోజనం కోసం వివిధ సంక్షేమ పథకాల ప్రణాళికల రూపకల్పన కోసం మూల సమాచారాన్ని జనాభా గణన అందిస్తుందని జనాభా గణన ద్వారా సేకరించిన సమాచార ఆధారంగా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాలు పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థల సరిహద్దులు మరియు సీట్ల సంఖ్య నిర్ణయిస్తాయని అందువల్ల శిక్షణలో నేర్చుకున్న అంశాలను త్వరలో జరగబోయే ఇండ్ల మరియు జన గణన లో ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్స్ అంకిత భావం తో పని చేయాలని అన్నారు. శిక్షణ లో నేర్చుకున్న పూర్తి సమాచారాన్ని ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన కార్యక్రమాన్ని మండలంలో పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు ఫీల్డ్ ట్రైనర్లు గా వ్యవహరిస్తున్న జి కృష్ణ మరియు కామిడి సతీష్ రెడ్డి లు మాట్లాడుతూ డిజిటల్ సాధనాల ద్వారా డేటా సేకరించ బోతున్న మొదటి జనాభా గణన కావడం తో ఇది ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఏనుమారేటర్స్ సూపర్వైజర్స్ తమ స్వంత స్మార్ట్ ఫోన్ లలో మొబైల్ అప్లికేషన్స్ ఉపయోగించి కుటుంబాల నుండి డేటా సేకరణ చేయాలని అన్నారు. భారత జనగణన యొక్క ఉద్దేశాన్ని భారతదేశ జన గణన 2027యొక్క ప్రాధాన్యతను వివరించారు అదేవిధంగా ఒకటి నుండి 34 కాలం వరకు పూర్తి చేయాల్సిన సమాచారాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ ఎం సురేందర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది మధుకర్ మహేష్ సూపర్వైజర్స్ ఎన్యుమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ బంధువుల ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు హిందూ ధర్మ సమ్మేళనం



**ఏటూరునాగారం ఏప్రిల్ 18 ప్రజా జ్యోతి** హిందూ బంధువుల ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు హిందూ ధర్మ సమ్మేళనం ఏటూరునాగారం మండల కేంద్రంలో రామాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వక్తలు సముద్రాల కవిత. కృష్ణా నందగిరి. లు మాట్లాడుతూ హిందూ సమాజం పట్ల గౌరవభావం, విశ్వాసం, సనాతన ధర్మం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సేవాభావం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహణ కు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రదర్శించారు. సమ్మేళనంలో వక్తలు మాట్లాడుతూ "దేశం కోసం జీవిదాం – భారత మాతను పూజిద్దాం – మన సనాతన ధర్మాన్ని పాటిద్దాం" అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటి చెప్పారు. సమాజంలో ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక విలువల పెంపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేశాభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. యువత సనాతన సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ధార్మిక నాయకులు, అలువాల శ్రీనివాస్.కత్తెర శ్రీనివాస్.తాడూరి దీనభంద స్వామి.సాయి బాబా ఆలయం చైర్మన్ పెంద్యాల ప్రభాకర్ గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి



**వర్ధన్నపేట,ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి** వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని డివిజన్లో ఇటీవల మృతి చెందిన డా. చెరుకు సత్యనారాయణ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ ఒకటవ డివిజన్ అధ్యక్షులు జాగీల్ల వీరస్వామి కుటుంబ సభ్యులను తాళ్లపెల్లి లచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ సంబంధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారువారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ డివిజన్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవ రావు, ఏడవ డివిజన్ కౌన్సిలర్ తిరుపతి సురేష్,పదవ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల అరుణ–శ్రీధర్,రెండవ డివిజన్ కౌన్సిలర్ బానోత్ జ్యోతి–నవీన్, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజని కుమార్, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్,పట్టణ మాజీ అధ్యక్షులు తోటకూరి శ్రీధర్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్,మూడవ డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, పదవ డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్,భూక్యా రామన్న, తరగల విష్ణు,కొండేటి రాజు, రామారం మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రజాజ్యోతి న్యూస్** టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు జిల్లా కేంద్రానికి పోవాలంటే ఇబ్బందికరంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే డిఎం తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారు. అలాగే చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐసిడిఎస్ ఆఫీస్ తక్షణమే ఉపయోగం లోకి తేవాలని గతంలో ఇక్కడే అంగన్వాడి కార్యకర్తలు,ఆయా కార్యకర్తల మీటింగ్లు సమావేశాలు జరిగేవని ఈ ఆఫీసును జిల్లా కేంద్రానికి తరలించడం వలన ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే చిట్యాల కు తరలించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తరలిస్తానని హామీ ఇచ్చారు.

## రైతు డిమాండ్లు నెరవేర్చాల్సిందే..!

- సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డా.రమేష్ నాయక్



**సంగెం, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి):** రైతుల సమస్యల పరిష్కారం కోసం,వారి హక్కుల సాధన కోసం యువ జన కాంగ్రెస్ గళమెత్తింది. యువ జ న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు,వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కర్పున్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన 'మహా ధర్నా' కార్యక్రమంలో సంగెం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ధర్నాకు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ నాయకత్వంలో ,సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డా.రమేష్ నాయక్ తమ కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరిస్తోందని,తక్షణమే రైతుల డిమాండ్లను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.నిరుద్యోగ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు